


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 29 అక్టోబర్ 2024 13 పేజీలు




# తరగతిగది నుండి...
# ప్రజా క్షేత్రంలోకి

- అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా
- భావి తరాలకు సేవ చేయడం లక్ష్యం
- యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయం

## - ఎమ్మెల్సీ పోటీలో ప్రసన్న హరికృష్ణ




సూర్య కరీంనగర్ ప్రతినిధి

తాను కలలుగన్న సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా... భావి తరాలకు సేవ చేయడం కోసం 19 సంవత్సరాల తన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాబోయే కరీంనగర్ ,నిజామాబాద్, ఆదిలాబాద్ ,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో దిగుతున్న వ్యక్తి పులి ప్రసన్న హరికృష్ణ.. తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి వెళ్తున్నారు. నిరుద్యోగ యువత ఉపాధి కల్పనే ధ్యేయంగా... యువతకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తనకు ఎంతో ఇష్టమైన ఉపాధ్యాయుడు వృత్తి నుండి తప్పుకొని సమాజంలో ఉపాధి లేని యువతకు మార్గదర్శనిగా ఉండాలని... వారికి తగిన న్యాయం చేయడానికి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. 2లో..

### వరి ధాన్యం కొనుగోలులో ఏలాంటి
## ఇబ్బంది లేకుండా సేకరణ చేపడతాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- మంథని ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి

సూర్య మంథని

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపడతామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని ఏఎం సి, ఎక్లాస్ పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకాలకు రూ.500బోనస్ ఇస్తామని అన్నారు. రైతులను రైస్ మిల్లర్లు (మిగతా 2లో)



### హక్కులకు పోరాడితే
## ఉద్యోగాలు ఊడిపాయే...

- రాష్ట్రంలో టీజీఎస్పి కానిస్టేబుల్‌ల దినస్థితి
- 39 మందిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- పదిమందిని సర్వీస్ నుంచి రిమూవల్





సూర్య రాజన్న సిరిసిల్ల.

అన్న వస్త్రాలకు పోతే ఉన్న వస్త్రాలు ఊడిన చందంగా తయారైంది రాష్ట్రంలోని టీజీఎస్పి కానిస్టేబుల్ పరిస్థితి. పోలీసులందరికీ ఒకే సర్వీస్ నిబంధనలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ (మిగతా 2లో)

# తరగతిగది నుండి ప్రజాక్షేత్రంలోకి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

విద్య చెప్పడం వల్ల వారికి కేవలం ఒక విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో సరిపెట్టుకోకుండా...వారికి సరైన ఉపాధి కల్పనకు కృషి చేయడానికి ఎన్నికల్లో నిలబడుతున్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత నిరుద్యోగ యువత ఉపాధి, ఉద్యోగులకు.... ఉద్యోగ భద్రత.... చదువుకునే విద్యార్థులకు ప్రోత్సహించడం తన కర్తవ్యంగా ముందుకు వెళ న్నారు.పట్టభద్రుల కోసం ...వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చట్టసభలో పోటీ చేస్తున్నారు.ఇప్పటికే నాలుగు జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**నిరుద్యోగుల సమస్యల పట్ల, వారి హక్కుల పట్ల వారి ప్రతినిధిగా వాణిని వినిపిస్తాను**

**- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**

ప్రసన్న హరికృష్ణ అనే నేను జూనియర్ కళాశాల అధ్యాపకునిగా, డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలోని వివిధ కళాశాలల్లో విధులు నిర్వర్తించాను.ఈ నేపథ్యంలో నిరుద్యోగ సమాజం కోసం రానున్న కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాదు మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వాళ్ల ప్రతినిధిగా మండలిలో అడుగుపెడితే వారి సమస్యల పట్ల, వారి హక్కుల పట్ల వారి వాణిని ప్రభుత్వానికి మరింత సమర్థవంతంగా ప్రతిధ్వనించవచ్చునన్న దృఢ సంకల్పంతో నాకున్న 19 సంవత్సరాల సర్వీసును త్యాగం చేయడానికి సిద్ధపడి గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్యోగానికి రాజీనామా చేసాను. ఈ సందర్భంగా నన్ను వెనకుండి నడిపిస్తున్న మిత్రులు, సహ అధ్యాపకులు కుటుంబ సభ్యులు, శ్రేయోభి లాషులకు కృతజ్ఞతలు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా గజ్వేల్ మహిళా ప్రభుత్వ డిగ్రీ



కళాశాలలో ప్రిన్సిపల్ కి రాజీనామా లేఖను సమర్పించిన అనంతరం కరీంనగర్ బయలుదేరిన ప్రసన్న హరికృష్ణ జాతీయ రహదారిలోని రేణిగుంట టోల్గేట్ వద్ద అప్పటికే పెద్ద ఎత్తున వాహనాలతో గుమిగూడిన పట్టభద్రులు వివిధ సంఘాల నేతలు ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున వందల వాహనాలతో ర్యాలీగా కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా కి చేరుకోవడం జరిగింది. అక్కడి నుండి భారీ సంఖ్యలో అభిమానులతో ఒగ్గుడోలు డప్పు కళాకారుల వాయిద్యాల నడుమ పద్మనాయక కళ్యాణ మండపం చేరుకున్నారు. అనంతరం సభను ఉద్దేశించి ముఖ్య అతిథి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శాసనమండలి చరిత్రలో మొట్ట మొదటిసారిగా పట్టభద్రుల తరఫున పట్టభద్రులలో నుండి ఒక విద్యావేత్త అయినటువంటి ప్రసన్న హరికృష్ణ బరిలోకి దిగడం అత్యంత అభినందించదగ్గ అంశం అని తెలిపారు. విద్యను వ్యాపారమయం చేసి రాజకీయ ఉద్యోగం కోసం పాకులాడే వ్యక్తులు ఒకవైపు ఉండగా అదే విద్య కోసం విద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం కోసం ఉన్న ఉద్యోగాన్ని త్యాగం చేసేటువంటి వ్యక్తి మరో వైపు ఉన్నారు కాబట్టి విజ్ఞులైన పట్టభద్రులు జాగ్రత్తగా ఆలోచించి ఓటు అనే వజ్రాయుధం ద్వారా ఒక కొత్త తరం రాజకీయానికి నాంది కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఇంతకాలం వరకు పట్టభద్రుల తరఫున వారి సమస్యల పట్ల స్పందించిన నాయకుడు మండలిలో కరువయ్యాడని ఎందుకంటే వాళ్లు పక్కా రాజకీయ నాయకులని, కానీ ఒక విద్యావేత్తగా ఒక ఉన్నత ఉద్యోగిగా అటు పట్టభద్రులకు నిరుద్యోగులకు ఇటు ఉద్యోగుల యొక్క సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తిగా వారి వాణి బాణీ ని శాసనమండలి వేదికగా బలంగా వినిపిస్తానని వారి సమస్యల పట్ల ప్రశ్నించడమే కాకుండా ఒక ప్రత్యామ్నాయ, పరిష్కార మార్గాలను కూడా వెతికే అవగాహన కలిగిన వ్యక్తిగా వారి వెన్నంటి నిలబడతానని ఈ వేదికగా హామీ ఇస్తున్నానని తెలిపారు. తన గెలుపు రాబోయే తరంలో సమాజంలో గుణాత్మకమైన మార్పు కోసం పరివర్తన కోసం తపిస్తూ రాజకీయంలోకి రావాలనుకునే యువతకు ఒక మార్గ నిర్దేశకంగా మారుతుందని తెలిపారు ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైనటువంటి ఆయుధమని దానిని ఉపయోగించి భవిష్యత్తు రాజకీయ మార్పునకు సాక్షిగా నిలవాలని అందుకోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు తప్పనిసరిగా తన ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘంరాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె సురేందర్ రెడ్డి తెలంగాణ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ , గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్, టీఎస్జీవో కళాశాల విద్య నాన్ టీచింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు అనంపల్లి నాగరాజు, ఎస్ ఆర్ ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ, బీసీ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు మరియు ఉద్యోగ సంఘాల నేతలు రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నేతలు, ఓయూ విద్యార్థులు పట్టబద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవంబర్ 1 వ తేది న బీసీ కమిషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటన

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ

సూర్య కరీంనగర్ ప్రతినిధి



వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గారి నేతృత్వంలో నవంబర్ 1వ తేదీన కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం లో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ (కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల) జిల్లా ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు నవంబర్ 1వ తేదీన కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం కార్యాలయానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్.సి / ఎస్.టి / బి.సి / మైనారిటీ / సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక విశ్లేషణ పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను కరీంనగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

సూర్య, హుజురాబాద్

ఈనెల 29వ తేది మంగళవారం హుజురాబాద్ డిపో పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ అన్నారు. ప్రయాణికుల నుండి సలహాలు, సూచనలు తెలుసుకోవడమే కాకుండా సమస్యలు కూడా తెలిపితే పరిష్కారం చేయడం జరుగుతుందని, 9491547320 నెంబర్ కు ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఫోన్ చేయగలరని ఆయన తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలులో ఏలాంటి

# ఇబ్బంది లేకుండా సేకరణ చేపడతాం

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యంలో కోత విధించి ఇబ్బందులకు గురిచేస్తే ఏ మాత్రం ఉపేక్షించేది లేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు ఇప్పటి వరకు రూ.18వేల కోట్ల నిధులు విడుదల చేసి మాఫీ చేయడం జరిగిందని అన్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు త్వరలోనే వాటిని సరిదిద్ది మాఫీ చేస్తామని అన్నారు. రైతులు కాలానుగుణంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించే విధంగా రైతులకు మేలు చేసేందుకు డ్రోన్ ఫార్మింగ్ పైలట్ ప్రాజెక్టును మంథని నియోజకవర్గం లో చేపట్టబోతున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సన్న, చిన్న కారు రైతులకు లాభం చేకూర్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోందని, ఇందుకోసం వ్యవసాయ అధికారులు రైతుల నుంచి సమాచారం సేకరిస్తున్నారని అన్నారు. రైతులకు ఎక్కడ కూడా ఏ ఇబ్బంది లేకుండా ఆనాడు కాంగ్రెస్ హయాంలో గోదాంల నిర్మాణం చేపట్టుకున్నామని, ఇప్పుడు గోదాంల కెపాసిటీ పెంచుకునేందుకు మరిన్ని గోదాంల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసే విధంగా నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి గా నిలబెట్టుకున్నామని, ఇప్పటికే ఉచిత కరంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఆరోగ్య శ్రీ రూ.10లక్షలకు పెంపు చేశామని అన్నారు. మరిన్ని పథకాలను కూడా త్వరలోనే అమలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే పనిలో ఉందని అన్నారు. పేద పిల్లల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ప్రవేశపెడుతున్నామని అన్నారు. దీపావళి కానుకగా ఇళ్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని పండగ రోజున ప్రారంభించుకోబోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ రాష్ట్రంలోనే అధిక మొత్తంలో ధాన్యం సేకరిస్తామని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ రైతుల నుంచి సేకరణ చేపడతామని అన్నారు. ముందుగా మంత్రి శ్రీధర్ బాబుకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం బొకె ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని మంత్రి శ్రీధర్ బాబుకు ఎడ్లబండితో కూడిన మెమెంటోను కొత్త శ్రీనివాస్ అందజేశారు. ఈ వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి శ్రీమాల, డిఎంఒ ప్రవీణ్ కుమార్, సివిల్ సప్లయి డిఎం శ్రీకాంత్ రెడ్డి, సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ-సురేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ బోర్డు మెంబర్ శశిభూషణ్ కాచే, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి కొండ శంకర్, నాయకులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగరావు, అజీంఖాన్, చెన్నవేన సదానందం, పెండ్రి ప్రభాకర్ రెడ్డి, మంథని సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు వికే రవి, నక్క నాగేంద్ర, చొప్పకట్ల హనుమంతరావు, కొట్టె పద్మ-రమేష్, ఏడిఏ అంజని, మార్కెట్ కమిటీ సెక్రటరి సతీష్, ఏఓ రామకృష్ణ, సంఘ సెక్రటరీ మామిడాల ఆశోక్ కుమార్, పెద్ద సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కులకు పోరాడితే ఉద్యోగాలు ఊడిపాయే...

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు చేసిన నిరసన ప్రభుత్వానికి తీవ్ర ఆగ్రహం తెప్పించింది. యూనిఫాం ఉద్యోగాల్లో క్రమశిక్షణ ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం ఆందోళనలకు నేతృత్వం వహించిన కానిస్టేబుల్ లను సస్పెండ్ చేయడంతో పాటు పదిమందిని సర్వీస్ నుంచి రిమూవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బెటాలియన్లలో కమాండెంట్ల వేధింపులు, వెట్టి చాకిరి నిరసిస్తూ ఇటీవల కానిస్టేబుళ్లు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే.మరోవైపు సెలవులను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం టిజీఎస్పీ కానిస్టేబుల్ లను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది.ఈ నేపథ్యంలో కానిస్టేబుల్ ల కుటుంబాలు రోడ్డు ఎక్కి ధర్నా నిర్వహించాయి. దీంతో సెలవుల రద్దు నిర్ణయాన్ని తాత్కాలికంగా ఆపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, పోలీసులలో క్రమశిక్షణ రహిత్యాన్ని తీవ్రంగా పరిగణించింది. ప్రభుత్వం పై బురద చల్లేందుకు కానిస్టేబుల్ ల వెనుక ఎవరైనా ఉండి నడిపిస్తున్నారా అన్న కోణంలో కూడా ప్రభుత్వం అనుమానాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆందోళనలను ముందుండి నడిపించిన వ్యక్తులను గుర్తించి 29 మందిని సస్పెండ్ చేయడంతో పాటు పదిమందిని రిమూవల్ ఆఫ్ సర్వీస్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**- 17వ బెటాలియన్ లోనే ఎక్కువ మంది రిమూవల్**

రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ నుండి రిమూవల్ చేసిన కానిస్టేబుల్ లలో ఎక్కువ మంది రాజన్న సిరిసిల్ల జిల్లా లోని సరదాపూర్ 17వ బెటాలియన్ కి చెందిన వారి ఉండడం గమనార్హం. రాష్ట్ర మొత్తం మీద మొత్తం పదిమందిని సర్వీస్ నుంచి రిమూవల్ చేయగా 6 మంది 17 వ బెటాలియన్ కి చెందిన వారి ఉన్నారు. సర్వీసుల నుండి తొలగించిన వారిలో ఇబ్రహీంపట్నం బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్ రవికుమార్, భద్రాచలం కొత్తగూడెం కు చెందిన కే భూషణరావు, అన్నేపర్తి బెటాలియన్ లో పనిచేస్తున్న వి రామకృష్ణ, ఎస్కే షఫీ, సిరిసిల్ల బెటాలియన్ కు చెందిన ఏ ఆర్ ఎస్ ఐ టి సాయిరాం, కానిస్టేబుళ్లు కే లక్ష్మీనారాయణ, ఎస్ కర్ణాకర్ రెడ్డి, టీ వంశీ,బందెల అశోక్, ఆర్ శ్రీనివాస్ లు ఉన్నారు.



# ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పై రౌడీ షీట్లు ఓపెన్ చేయండి

## - ప్రతి పోలీస్ స్టేషన్ వి పి ఓ వ్యవస్థ కలిగి ఉండాలి - నేర సమీక్షా సమావేశం

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచాలని వారిపై కేస్లు నమోదు చేయాలని అన్నారు. ప్రాసిక్యూషన్లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెం



ట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయాలని అన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, PDS రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని



సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను కలిగి ఉండాలని ఎస్పి సూచించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏ రకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండా లని, న్యాయం వైపు పని చేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు. VPOలు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పించాలన్నారు. విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, డి సి ఆర్ , సి సి ఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీక్ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులపై ప్రజావాణిలో ఫిర్యాదు

**సూర్యమల్యాల**



మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలులో మందులు ఇష్టానుసారంగా అమ్ముతున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన పట్టణ అధ్యక్షులు కటకం విజయ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలోతాహసిల్దార్ మునిందర్ కు వినతి పత్రంఅందజేశారు. ఫర్టిలైజర్ దుకాణం నిర్వాహకులు మందులు ఇష్టంనుసారంగా నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నారు. పురుగుల గడ్డి మందు ఇవ్వడం వలన పలువురు ఆత్మహత్య యత్రానికి పాల్పడుతున్నారు ఎప్పటికప్పుడు సంబంధిత అధికా రులు ఫర్టిలైజర్ దుకాణాలను పర్యవేక్షించి నిబంధనలుతో మందులు అమ్మే విధంగా చర్య తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల సతీష్ రెడ్డి వీరభత్తిని ప్రతాప్ చిరుత మారుతి పాల్గొన్నారు.

## నవంబర్ 2 న కాకతీయ అవార్డుల ప్రధానం

**సూర్య జగిత్యాల**



అంజలీ మీడియా గ్రూపు10 వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాకతీయ పురస్కారాల పేరిట అవార్డులను ప్రధానం చేస్తున్నామని అంజలీ మీడియా ఆర్గనైజర్ కూచన నాగజ్యోతి తెలిపారు.జగిత్యాలలో సోమవారం ఆమె మాట్లాడుతూ వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి జాతీయ అవార్డు,వండర్ కిడ్స్, కాకతీయ నంది, కాకతీయ మహానంది పేరిట పలు రకాల అవార్డులను అందిస్తున్నామని నాగజ్యోతి వివరించారు.పేర్లు నమోదు చేసుకున్నవారి వివరాలను పూర్తిస్థాయిలో విచారించిన పిదప ఎంపికైన వారికి హన్మంకొండలో నవంబర్ 2 న అంజలీ మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు అధ్యక్షతన అవార్డులను ప్రముఖులచే ప్రధానం చేయనున్నామన్నారు.ఈనెల 30 వరకు సామాజిక సేవా చేస్తున్న వారు 88014 52559 నంబర్కు పోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చని నాగజ్యోతి సూచించారు.

## మాదిగ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో బిఆర్ అంబేద్కర్ మాదిగ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, తెలియజేశారు. అధ్యక్షుడిగాటి రాజేష్, కార్యదర్శులుగా వన తడుపుల మహా తేజ, నక్క రాకేష్, లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మాజీ సర్పంచ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూర్వపు పెద్ద మనుషులు సిద్ది గంగారెడ్డి, వి రవి, నక్క బొడ్డయ్య, వి లక్ష్మణ్, శేఖర్, గణేష్, రాజం, గంగాధర్, పాల్గొన్నారు నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడిన తెలంగాణ రాష్ట్రదళిత సంఘాల ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య సంఘ సభ్యులందరూ ఐకమత్యంతో ఉండిసంఘం అభివృద్ధి కొరకు పాటుపడాలని అలాగే కొత్తగా ఏర్పడ్డ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ అందుబాటులో ఉండి మంచి సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో ప్రతి సీజన్లో 4 వేల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేస్తారని కావున జగన్నాథ్ పూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందిం చిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రం ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు,మాజీ సర్పంచ్ అత్రం భీర్సా,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,గ్రామ నాయకులు మారుతి, శంకర్, ఈశ్వర్, తులసి రాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో చదువుతే పది జిపిఎ సాధించవచ్చు

**- మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్**

**సూర్య వెల్గటూర్**



విద్యార్థులు పక్క ప్రణాళికతో చదువుతే పది జిపిఎ సాధించవచ్చని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ అన్నారు. సోమవారం వెలుగటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్జెక్టుల వారీగా విద్యార్థులు దృష్టి సారించాల్సిన అంశాలను గురించి వివరించారు. ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకమైందని, ఇందులో ఉత్తమ ఫలితాల సాధనకు సమయాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. విద్యతో పాటు వినయం విధేయతలతో జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించాలని అభిలాషించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, ఉపాధ్యాయులు పద్మలత, కొండాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సిఆర్పి వైద్య వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ తహసిల్దార్కు పత్రం

**సూర్య,రాయికల్**



ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసారు. అనంతరం రాయికల్ మండల తహశీల్దార్ యం ఏ ఖయ్యూం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ నాలుగు డిఏలు అందజేయాలని,పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని,పిఆర్సి నివేదిక అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే,23 నవంబర్ రోజు ధర్మాగ్రహదీక్ష చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ ,వేముల మధు మండల శాఖ అధ్యక్షులు కొండూరు రజనీకాంత్, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్,నాయకులు గట్టు రమేష్ నర్సయ్య,కె.ప్రశాంత్ ,పారిపెల్లి గంగాధర్,పుర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల పరిధిలోని ఎండపల్లి,కొండాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలని, ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గోల తిరుపతి,తహసీల్దార్ కడార్ల రవికాంత్,ఏఈవో అలేఖ్య,పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, మహ్మద్ అభి, సహకార సంఘం అధ్యక్షులు గూడ రాంరెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి, ఎండపల్లి సహకార సంఘం సీఈవో రవి,రాం మోహన్ రావు, రాజిరెడ్డి, కొంగల జగదీశ్వర్ రెడ్డి, మంతెన లచ్చయ్య, సత్యనారాయణ రావు, అందుర్తి గంగాధర్, దేవి రవీందర్, రమణా రెడ్డి, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నా బోగ శ్రావణి

**సూర్య సారంగాపూర్**



ఈ రోజు సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ Dr. బోగ శ్రావణి అనంతరం ఇటీవల నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి గారి ఎంపీ ఫండ్ ద్వారా మంజూరైన నిధుల ద్వారా చేపడుతున్న పనుల గురించి ఆలయ ఈవో మరియు చైర్మన్ తో కలిసి సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వడ్లూరి అనూష ఆలయ చైర్మన్ శంకరయ్య, జగిత్యాల పట్టణ మాజీ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, ఆముద రాజు, బద్దెల గంగరాజం,ప్రణయ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎకో పార్క్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**

సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా ఆధ్వ ర్యంలో జి.యం. కార్యాలయ సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 3 కోట్ల 56 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎకో పార్క్ శంకుస్థా పన కార్యక్రమానికి సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా భాగస్వాములను చేశామని గోదావరిఖని లోని సింగరేణి మెడికల్ కళాశాలలో 7 శాతం సీట్లు ఉద్యోగుల పిల్లలకు వచ్చేవిధంగా ఏర్పాటు చేస్తామని మున్ముందు సింగరేణిలో ఎన్నో అభి



వృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ ఎకో పార్కునందు సుందరీ కరణ కోసం వివిధ రకాల మొక్కలు నాటడమే కాకుండా బట్టర్ ఫ్లై గార్డెన్ లైటింగ వాటర్ ఫౌంటేన్లు పక్షుల సందర్శన కేంద్రం మొదలగు వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ఎకో పార్క్ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఎకో పార్కు నిర్మాణ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారి దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనం తరం జి.యం కార్యాలయంనందు మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్ శిశు సంరక్షణ కేంద్రం భవనాన్ని ప్రారంభించి మహిళా ఉద్యోగులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేం ద్ర సుధాకరరావు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, గుండేటి రాజేశం , మారిల్లి రాజిరెడ్డి దామోదర్ రావు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, రామచం ద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజ నీర్ వై.విజయశేఖరబాబు, ఫైనాన్స్ విభాగాధిపతి శ్రీనివాసులు, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర కుమార్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఫారెస్ట్రీ అధికారి కళ్యాణ్, అధికారులు చంద్ర శేఖర్, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, ఐలయ్య, రాజేశ్వరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీసు ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన

**- రహదారి భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి**
**- సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండండి**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని**

పోలీసులు వినియోగించే ఆయుధాలపై విద్యారు ధ్థలకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీని వాస్ అవగాహన కల్పించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రామగుం డం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో సీపీ ముఖ్య అతిథిగా పాల్గొని ఓపెన్ హౌస్ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ స్వయంగా పట్టణంలోని మెడికల్ కళాశాల విద్యార్థులతో పాటు పలు ప్రైవేటు విద్యా సంసలకు చెందిన విద్యార్థులకు ఆయుధాలు, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, పోలీసు చట్టాలు, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, పోలీస్ కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు తదితర అంశాలను వివరించారు. పోలీసులు ఉపయో గిస్తున్న ఆయుధాలు ఏకే-47, ఎస్-ఎల్ఆర్, కార్బన్, 9 ఎంఎం పిస్టల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, రోడ్డు ప్రమాదాలు నివారించే స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు, సిబ్బంది విద్యా ర్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి సేవలను గుర్తు చేశారు. పోలీసులు ఏ విధంగా విధులు నిర్వహిస్తారు, విధి నిర్వహణలో వారు ఉపయో గించే ఆయుధాలు, వస్తువులు, ఇతరత్రా వాటిపై విద్యార్థులకు అవగాహన ఉండాలని అన్నారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని అప్పుడే ప్రమాదాలను నివారించిన వారమవుతామని అన్నారు. సైబర్ నేరగాళ్లు ఏదో ఒక రకంగా ప్రజలను మాయ చేసి మోసం చేయాలని చూస్తూనే ఉంటారని, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్



చేయడం ద్వారా ఎటువంటి సేవలు అందుతాయి అనే విషయాన్ని సీపీ వివరించారు. అందిస్తున్న సేవలు, కమ్యూ నికేషన్ మ్యాన్ ప్యాక్, విహెచ్ఎఫ్ సెట్ల గురించి అవగాహన కల్పించారు. బాలికలు, మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవలు, షీ టీమ్స్ పని తీరు, వివిధ యాప్ల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు గురించి తెలిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేయడం ద్వారా ఏ విధంగా పోలీసు సేవలు అందుతాయి అనే విషయాన్ని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ అజయ్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనా రెడ్డి, కమ్యూని కేషన్ ఇన్స్పెక్టర్ రామ్ ప్రసాద్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సంపత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# బిపి టాబ్లెట్స్ లేని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో బిపి పేషంట్లకు అవసరమైన మందులు అందుబాటులో ఉండడం లేదని మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం బీపీ టాబ్లెట్లు వాడే ఎందరో రోగులకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉంచడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిత్యం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తూ వైద్యులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినా వైద్య సిబ్బంది బీపీ రోగులను పట్టించుకోవడం లేదని ఆరోపిం చారు. బీపీ మాత్రల కొరతపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ దృష్టికి తీసుకువెళ్తే నిర్లక్ష్యంగా మాట్లాడారని వాపోయారు. రోగులకు మాత్రలు అందుబాటులో ఉంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టరును కోరారు. కాగా ఈ విషయమై స్పందించిన డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో బీపీ మాత్రలు అందుబాటులో ఉన్నాయని, కావాలనే కైలాసం రాద్ధాంతం చేశారని తెలిపారు.

# రుడా పేరు మార్చాలని మంత్రికి వినతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(రుడా) పేరు మార్చి పెద్దపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీగా నామకరణం చేయాలని మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేం దర్ సన్నీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సోమవారం పెద్దపల్లికి వచ్చిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈసంద ర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ పుడా గా మార్చి జిల్లా కేంద్రంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పెద్దపల్లి అస్తిత్వాన్ని కాపాడాలని కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సుడా వలె రామగుండం కార్పోరేషన్ పరిదిలో పుడా ఏర్పాటు ప్రజల ఆకాంక్ష అని, గతంలో ఉన్న ప్రతిపాదనల మేరకు రుడా స్థానంలో పుడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఇసుక లారీ

**- మృతుల బాధితులు రోడ్డుపై పెద్ద పెట్టున ధర్నా**

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని అటవీ ప్రాంత మైన భట్టుపల్లి సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలు పిల్లల వాహనాన్ని సోమవారం ఇసుక లారీ ఢీ కొట్టగా సెగ్గెం శైలజ 24 అనే వివాహిత అక్కడికక్కడే మృతిచెందగా భర్త రాహుల్ తీవ్ర గాయాలయ్యాయి. మృతిరాలు భర్తను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతురాలు బంధువులు మంథ ని-కాటారం ప్రధాన రహదారిపై పెద్దపెట్టున రాస్తారోకో, ధర్నాకు దిగారు. ఆ సమయంలో మంథని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అటు నుం డి వచ్చే వాహనాలను, ఇటు నుండి వచ్చే వాహనాలను నిలిపివేయడంతో వాహనాలు బారులు తీరాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులతో కొంత సమయం బాధిత బంధువులు వావిద్వానికి దిగారు. వాహనాలు బార్లు తీయడంతో పోలీసులు చొరవ తీసుకొని మృతురాలు బంధువులతో మాట్లాడి ఇసుక లారీ యజమాన్యంతో, ఇసుక యజమాన్యంతో మాట్లాడి బాధితులకు తగు న్యాయం చేసి ఆదుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో మృతురాలి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే గాయాల పాలైన మృతురాలి పిల్లలను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలు కుటుంబ సమేతంగా ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామమైన అడవి సోమనపల్లి గ్రామానికి వెళ్తుండగా వెనుక నుంచి భారీ వాహనం ఢీకొట్టింది. మంథని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అడ్రియాల గనిపై విజిలెన్స్ ప్రతిజ్ఞ

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిపై సోమవారం విజిలెన్స్ వారోత్సవాలు సందర్భంగా ఉద్యో గులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రమేష్, డీవై ఎస్.ఈ బాల్ రాజ్, పిట్ సెక్రటరీలు ఇప్ప గంగాధర్, మందల కొముర య్య, ఆఫీస్ స్టాఫ్ ఎం.సురేష్ పాల్గొన్నారు.

# శిశు సంరక్షణ కేంద్రంను ప్రాంభించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని అర్జీ-3, అడ్రియాల జీఎం కార్యాలయం నందు మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రం) భవనాన్ని సోమ వారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిళ్ల శ్రీదర్ బాబు ప్రారంభించారు. జీఎం కార్యాలయంలో భారీగా మహిళ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరికి రెస్ట్ తీసుకోవడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా సుమారు రూ. 25 లక్షల నిధులు మంజూర్ అయ్యాయి. మహి ళా ఉద్యోగులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు.

# రైతులను రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం

**- విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి - కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

రైతును రాజు చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కొలనూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామస్తులతో, అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం గ్రామస్తులు కలిసి కొలనూరు ప్రాజెక్టు సందర్శించారు.రైతులు ప్రాజెక్టుకు మత్తడి నిర్మాణం లేదని తెలపగా మత్తడి నిర్మాణం చేపట్టవల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్ పై తొలి సంతకం చేయడం జరిగిందన్నారు.రైతు భరోసా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారని గుర్తు చేశారు. రుణమాఫీ లో భాగంగా సుమారు 18 వేల కోట్ల రూపాయలను 22 లక్షల మంది ఖాతాల్లోకి జమ చేశామని తెలిపారు.సాంకేతిక సమస్య వల్ల కొందరు రైతుల ఖాతాల్లో జమ



కాలేదని, అవి జమ చేయడానికి వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి 31 వేల కోట్ల ద్వారా రుణమాఫీ వర్తింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రస్తావించారు. రైతుల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు శ్రమించేవాడని, అదే స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.మండల అభివృద్ధికి రహదారులకు,బ్రిడ్జి లకు 5.75 కోట్లు నిధులు మంజూరు చేశామని తెలిపారు.రానున్న రోజుల్లో బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ప్రజా సంక్షేమాన్ని ఎక్కడ కూడా ఆపకుండా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

**- చర్చ్ ఫాస్టర్ భౌతికాయనికి నివాళులు**

కోనరావుపేట మండల కేంద్రంలో చర్చి ఫాస్టర్ బడిగా సోమయ్య హఠాన్మరణం చెందగా వారి భౌతికాయానికి ప్రభుత్వవిప్ నివాళులర్పించారు

**- విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించాలి**

కోనరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ప్రభుత్వ విప్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏమైనా ఇబ్బందుల గురుంచి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో శుద్ధజల కేంద్రంలో ఇబ్బంది ఉందని తెలపగ దానిని పరిశీలించి నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, నాణ్యమైన భోజనం అందించాలని విద్యాలయాల ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని,బాత్రూమ్ లు శుభ్రంగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డిఆర్డీవో శ్రీనివాస్,డీపీఎం శ్రీనివాస్, ఎంపిడివో శ్రీనివాస్ మూర్తి,డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్,ఆర్ఐ రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నర్సింహ చారి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రషీద్, నాయకులు వీరవేని తిరుపతి యాదవ్,నుగూరి గణేష్, ఐదరి శ్రీనివాస్,గొట్టిపర్తి రవిగౌడ్, రవీందర్ రెడ్డి,మానుక సత్యం,నాగండ్ల భూమేష్, పాకాల వినయ్ గౌడ్ పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలి

**- ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలన్నారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలపై కళా ప్రదర్శన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం అజ్మీర తండా గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆరు గ్యారంటీలపై సోమవారం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పాటల ద్వారా తెలియజేసారు. సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు

## ఇల్లంతకుంట మండల పశు వైద్యాధికారిణిగా పూర్ణ చంద్రిక

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల నూతన పశు వైద్యాధికారిణిగా పూర్ణ చంద్రిక నియమాకమైంది. సోమవారం పూర్ణ చంద్రిక భాద్యతలు స్వీకరించింది. ఇటీవల వెలువడిన ఫలితాల్లో 20వ ర్యాంక్ సాధించిన పూర్ణ చంద్రికను ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్యశాలకు ప్రభుత్వం నియమించింది.గత 4 సం.రాలుగా పోస్ట్ ఖాళీగా ఉండడంతో గతంలో గాలిపల్లిలో పనిచేసిన డా. సతీష్ ఇల్లంతకుంట మండల ఇంచార్జీగా కొనసాగారు. ఇక్కడ పనిచేసిన సతీష్ ప్రస్తుతం బోయినపల్లి మండలానికి బదిలీ అయ్యాడు. మండలానికి నూతన డాక్టర్ రావడంతో మండల ప్రజలు, పాడి రైతులు ఆనందం వ్యక్తం చేశారు. బదిలీ పై వెళ్లిన సతీష్ చేసిన సేవలకు గుర్తింపుగా, చేసిన సేవలను కొనియాడేలా వీడ్కోలు సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని గాలిపల్లి రైతులు, గ్రామస్థులు తెలిపారు.

## ధర్మాగ్రహా దీక్ష

**- తహసీల్దార్ కు టిపియూఎస్ వినతి**

**సూర్య,ఇల్లంతకుంట**



ధర్మాగ్రహా కొనసాగుతున్న దీక్షలో భాగంగా మండల టి పి యూ ఎస్ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఫారుఖ్ కు ఉపాధ్యాయులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం లో పేర్కొన్నారు.తహసీల్దారుప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మధుసూదన్ రావు,ప్రధాన కార్యదర్శి బ్రహ్మ చారి,రాష్ట్ర కార్యదర్శి కటకం శ్రీనివాస్, ఉపాధ్యాయ లు రమణ, సుభాష్ రెడ్డి,సంతోష్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదములో వ్యక్తికి తీవ్ర గాయాలు

**సూర్య ముస్తాబాద్**

వాహనాల అతి వేగం వలన కాలు విరుగిన సంఘటన మండల కేంద్రములో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన చెంద్రం అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతున్నప్పుడు దాని వెనుక వస్తున్న ఆటో ఢీకొని చంద్రం అనే వ్యక్తి కాలు విరిగింది. ఆ వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా వైద్య నిమిత్తం ఆ వ్యక్తిని అక్కడి నుండి స్థానిక హాస్పిటల్ కు తరలించారు.రోడ్డు పై వెళ్ళేటప్పుడు ఫోన్ మాట్లాడుతూ, అతివేగం వలన, డ్రైవర్‌ల నిర్లక్ష్యం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయనీ, స్థానికులు అంటున్నారు.

## బిఆర్ఎస్ ను ఎదుర్కోలేకే చిల్లర రాజకీయాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**




కుటుంబ సభ్యుల మధ్య జరిగిన పార్టీని రేవంత్ రెడ్డి సర్కార్ రాజకీయం చేస్తుందని,బిఆర్ఎస్ పార్టీ అధినేతలను ఎదుర్కొనే దమ్ము లేక చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు ఆకునూరు శంకరయ్య ఆరోపించారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను ఎప్పటి కప్పుడు ఎండగడుతూ ప్రజల ముందు దోషులుగా నిలబెడుతున్నారనే అక్కసుతో కేటీఆర్ కుటుంబ సభ్యులపై రేవంత్ సర్కార్ కక్షపూరితంగా అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.కుటుంబ సభ్యుల మధ్య జరిగిన పార్టీని కూడా రాజకీయం చేయడం అన్యాయం అన్నారు.కేటీఆర్ ను,బిఆర్ఎస్ నాయకులను ఎదుర్కొనే దమ్ము లేక రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని అన్నారు. కేటీఆర్ ను విమర్శించే స్థాయి ఆది శ్రీనివాస్,బండి సంజయ్ లకు లేదని అన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని వారి హితవు పలికారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్,దిడ్డిరాజు,బిఆర్ఎస్ నాయకులు కుంభల మల్లారెడ్డి,భారత రాష్ట్ర సమితి విద్యార్థి నాయకులు సబ్బని హరీష్,కంచర్ల రవి గౌడ్,అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేతో అవస్థలు ఎదుర్కొంటున్న మహిళా ఏ ఇ ఓ లు

**సూర్య. ఇల్లంతకుంట**

డిజిటల్ క్రాప్ సర్వేలతో మహిళా మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ,రైతులు పంటలు వేసిన చోటకు వెళ్లి పంటల నమోదు చేసే క్రమంలో సాంకేతిక సమస్యలతో పాటు రైతులు సమయానికి రాక పోవడంతో రోజంతా అక్కడే పడిగాపులు కాస్తు నమోదు చేసి అప్లోడ్ చేసే ప్రయత్నం లో మొబైల్స్ చార్జ్ అయిపోవడం జరుగుతుంది. ఇల్లంతకుంట మండలంలో గత రెండు రోజులుగా డిజిటల్ క్రాప్ సర్వే లో భాగంగా క్షేత్ర స్థాయిలో యాప్ ఓపెన్ కాకపోవడం, విలేజ్ డేటా డౌన్లోడ్ కాక పోవడం, ఒక సర్వే నంబర్ దగ్గర వేరే రైతు వివరాలు చూపించడం పంట వివరాలు నమోదు చేశాక అప్లోడ్ కి చాలా సమయం పట్టడం, చివరికి పొలం దగ్గరికి వెళ్ళాక లోకేషన్ ఇంకా చాలా దూరం ఉంటుందని యాప్ లో చూపిస్తుంది.పొలాలకి వెళ్లే దారులు సరిగా లేక కిలో మీటర్ల మేర దూరం నడిచి వెళ్ళడం, కరెంటు తీగలు, పాములు, వాగులు దాటడం చాలా రక రకాలుగా సమస్యలు ఎదురవుతున్నాయని, దానికి తోడైన ఇతర రకాల శాఖ పరమైన పనులతో చాలా పని ఒత్తిడి ఎదుర్కోవడం జరుగుతుందని చెబుతున్నారు.ఉన్నత స్థాయి అధికారులు ఫీల్డ్ సమస్యలపై పునరాలోచించాలని కోరారు.



# సింగరేణిలో పర్యావరణ పరిరక్షణ కొరకే ఎకో పార్క్ నిర్మాణం

## -రామగిరి ఖిల్లా అభివృద్ధికి రూ.5 కోట్లు -రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిళ్ల

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో పర్యావరణ పరిరక్షణ కొరకే ఎకో పార్క్ నిర్మాణం చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రామగుండం-3 ఏరియా ఆధ్వర్యంలో జీ.ఎం కార్యాలయ సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు రూ.3.56 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎకో పార్క్ కు సోమవారం ఆయన శంకుస్థాపన చేసారు. భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా భాగస్వాములను చేశామన్నారు. గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలలో 7 శాతం సీట్లు ఉద్యోగుల పిల్లలకు వచ్చేవిధంగా ఏర్పాటు




చేస్తామని, ముమ్ముందు సింగరేణిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎకో పార్కునందు సుందరీ కరణ కోసం వివిధ రకాల మొక్కలు నాటడమే కాకుండా బట్టర్ ఫ్లై గార్డెన్, లైటింగ్, వాటర్ ఫౌంటేన్లు, పక్షుల సందర్శన కేంద్రం మొదలగు వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ఎకో పార్క్ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఎకో పార్కు నిర్మాణ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారి దృష్టికి తీసుకురావాలని అన్నారు. స్థానిక రామగిరి ఖిల్లా అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, ధర్మపురి, అధికారుల సంఘం అధ్యక్షులు చిట్టి.వెంకటరమణ, ఎమ్మార్సీ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి,జక్కుల దామోదర్ రావు,బెల్లం శ్రీనివాస్, బత్తుల రమేష్, ఎస్వోటు జీ.ఎంలు గుంజపడుగు.రఘుపతి, బండి.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ వై.విజయశేఖరబాబు, ఫైనాన్స్ విభాగాధిపతి పోకూరి. శ్రీనివాసులు, సివిల్ విభాగాధిపతి బీ.రాజేంద్ర కుమార్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఫారెస్ట్రీ అధికారి బీ.కళ్యాణ్, అధికారులు కాలేపు. చంద్రశేఖర్, ఎండీ.షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, కనేవెన ఐలయ్య, రాజేశ్వరి, కాంట్రాక్టర్ వి.ప్రభాకర్ రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోస్టాఫీస్‌లో కొనసాగు...తున్న విచారణ

## -మరిన్ని దొరికిన నకిలీ పుస్తకాలు -ఎవరికి నష్టం కల్గించం పోస్టల్ అధికారి సునీల్

**సూర్య, సెంటినరీ కాలనీ 04 :**

రామగిరి మండలం బేగంపేట పోస్టాఫీస్ లో డిపాజిట్ల గల్లంతపై సోమవారం విచారణ కొనసాగింది. గత రెండు రోజుల క్రితం రూ.30 లక్షలకు పైగా డిపాజిట్లు, ఇతర స్కీముల డబ్బులు గల్లంతయినట్లు తెలిసింది. గ్రామస్తులు తాము ఇంటి వద్ద డబ్బులు దాచుకోకుండా, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పోస్టాఫీస్ లో డబ్బులు జమ జమా చెసుకుంటున్నారు. డబ్బులు చెల్లించి, పాస్ బుక్కులపై ముద్రలు వేయించుకొని, రషీద్ లు పొందుతున్నారు. తమ డబ్బులకు డోకా లేదని భరోసా ఉన్న క్రమంలో, ఒక్కసారి పిడుగు పడే వార్త బయటకి పొక్కింది. బేగంపేటలో నకిలీ పాస్ పుస్తకాలలో రూ.30 లక్షలు పోస్టాఫీస్ లో



జమ చేయకుండా స్వంతనికి అక్కడి బీపీఎం హేమ వాడుకున్నట్లు అధికారులు గుర్తించారు. బేగంపేటలో ఇప్పటికీ 200కు పైగా అకౌంట్లు తనిఖీ చేసి, నకిలీ ఎకౌంట్లను గుర్తించారు. పోస్ట్ ఆఫీస్ లో జమ్మికుంట ఏరియా పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ విచారణ కొనసాగిస్తున్నారు. సెంటినరీ కాలనీ పోస్ట్ ఆఫీస్ కు కూడా బాధితులు చేరుకొని పాస్ బుక్ లు నకిలీవా! అసలీవా! అని చెక్ చేయించుకుంటున్నారు. సెంటినరీ కాలనీ పోస్ట్ మాస్టర్ అడేపు.శివకుమార్ పాస్ బుక్కులను తనిఖీ చేస్తున్నారు. త్వరలో మరిన్ని నకిలీ పుస్తకాలు బయటపడే అవకాశం ఉంది.

### అందరికీ డబ్బులు చెల్లిస్తాం:-

**-సునీల్ (అసిస్టెంట్ పోస్టల్ సూపర్డెంట్), పెద్దపల్లి**

బాధితులకు ఎవరికి నష్టం కలిగించం. అందరి వివరాలు సేకరిస్తున్నాం. ఇలా జరగడం దురదృష్టకరం, డబ్బులు త్వరలో చెల్లిస్తాం.ఇంకా ఎవరైనా ఉంటే స్థానిక పోస్టాఫీస్ లో వివరాలు అందించండి.

# పోలీసు అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ -జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా కొనసాగిన 2కె రన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పోలీసు అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం బతుకమ్మ ఘాట్ నుండి గాంధీ,అంబేద్కర్ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమలు చెపడుతున్నామని తెలిపారు.అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు.ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని కొనియాడారు.ప్రతీ ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమన్న ఎస్పీ మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండడానికి వాకింగ్,వ్యాయామం,యోగ లాంటివి ప్రతి నిత్యం సాధన చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు.యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు.అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన 2కె రన్ లో ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావడం ఆనందంగా



ఉందన్నారు.2కె రన్ లో పాల్గొన్న ఇద్దరు మహిళలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి,వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవల న్నారు.ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు కృష్ణ, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాద గిరి, రమేష్, ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, పాలి టెక్నిక్ , జేఎన్టీయూహెచ్ కాలేజ్ విద్యార్థులు, పట్టణ యువత ,వాకర్స్ పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

## - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ 8 ఇతర సమస్యలపై 8 మొత్తం 16 దరఖాస్తు లు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణాకు అనుమతుల మంజూరు

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వినియోగదారుల అవసరాల నిమిత్తం జిల్లాలోని మూడు ఇసుక రీచ్ ల నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణాకు అనుమతులను మంజూరు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో డిస్టిక్ లెవెల్ సాండ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాల నిమిత్తం కరీంనగర్ రూరల్ మండలంలోని చేగుర్తి ఇసుకరీచ్ (25వేల క్యూబిక్ మీటర్లు,) మానకొండూరు మండలంలోని లింగాపూర్ (60వేల క్యూబిక్ మీటర్లు), వెల్దిలోని ఇసుక రీచ్ లో ఉన్న 30 వేల క్యూబిక్ మీటర్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగిలిన ఇసుక రీచ్ లలో నీరు ఉన్నందున నవంబర్ 15 తర్వాత కమిటీ నిర్ణయం తీసుకుంటుంది అని తెలిపారు. అధికారులు సమన్వయము తో పని చేయాలి అని వివరించారు.ఈ సమావేశం లో మైనింగ్ శాఖ ఏడి రామాచారి, భూగర్భజలశాఖ నీటిపారుదల శాఖ, భూగర్భ గనులు, వనరుల అధికారులు, తెలంగాణ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## - ప్రజావాణి ఫిర్యాదులు : 31 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

## - ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్

**సూర్య కోరుట్ల**

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ ప్రభుత్వాన్ని సోమవారంఏబీవీపీ కోరుట్ల నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా




యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గు చేటు ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి అని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు అన్నారు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మణిదీప్, మనీష్, నగర సంయుక్త కార్యదర్శి పవన్, సాయి బ్రహ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి కుట్రపూరిత రాజకీయాలు

- రేవ్ పార్టీ కాదు రేవంత్ పార్టీ కుట్ర
- కేటీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే కక్ష సాధింపు
- పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకే డ్రామా
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు

**సూర్య జగిత్యాల**



కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక వారి బామ్మర్ది రాజ్ పాకాల ఇంటి పై సోదాల పేరుతో పోలీసులు దౌర్జన్యంగా దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పది నెలల పాలన రోజు ఒక అరాచకంగా చేస్తున్నారని ఆరోపించారు. ఎమర్జెన్సీ కాలంలో ఏ విధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసారో ఆ విధంగా ఇప్పుడు హైడ్రా, మూసి సుందరీకరణ, బెటాలియన్ కానిస్టేబుల్ వ్యవహారం, నిరుద్యోగుల, రైతుల రుణమాఫీ ఇలాంటి ఎన్నో విషయాల్లో ఇబ్బందులు పెడుతున్నార్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కె టి ఆర్ బామ్మర్ది కుటుంబ సభ్యులు గృహప్రవేశం సందర్భంగా విందు చేసుకుంటే ఎదో జరుగుతుందని కావాలని కక్ష గట్టి ప్రజల్లో బి ఆర్ యస్ పార్టీ కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, బి ఆర్ యస్ పార్టీ ని లేకుండా చేయాలనీ చూస్తున్నారని అన్నారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా చెప్పిన ప్రకారం పక్క ప్రణాళిక ప్రకారం జరిగిందని తెలిపారు. రుణమాఫీ లేదు, రైతు భరోసా లేదు, సీఎం హెందాగా ఉండాలని, కేసీఆర్ని తిట్టడమే ధ్యేయంగా ప్రజలకు ఏమి చేయాలో తెలియదు, పిచ్చి పనులు చేస్తే మైలేజ్ రాదు అన్నారు. కాంగ్రెస్, బిజెపి రెండు కలిసిపోతున్నాయని బండి సంజయ్ వ్యాఖ్యలను చుస్తే తెలిసిపోతుంది, మీకు ఫామ్ హౌస్‌లు లేవా? బి ఆర్ యస్ పార్టీ నాయకులు, కే టి ఆర్, వారి కుటుంబ సభ్యులపై ప్రభుత్వ తీరును జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మాజీ ఏఎంసి చైర్మన్ శీలం ప్రియాంకప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం నాయకులు అమీన్ భాయ్, ఆసిఫ్, రిజ్వాన్, గాజుల శ్రీనివాస్,మోర వెంకటేశ్వర్లు,నీరటి శ్రీనివాస్,మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విగ్రహాలు ధ్వంసం

- సోషల్ మీడియాలో వక్రీకరించి పోస్టులు పెడితే కఠిన చర్యలు
- జగిత్యాల రూరల్ సిఐ కృష్ణా రెడ్డి

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి స్వాగత తోరణంకు కుడివైపు ఉన్న హనుమాన్ విగ్రహం ప్రమాదవశాత్తు ధ్వంసం అయినట్టు ధర్యాప్తు లో తేలిందని జగిత్యాల రూరల్ సిఐ కృష్ణా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసి ఉంటారని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పని చేసే పూజారి వొద్దిపర్తి సంతోషాచార్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి బీర్పూర్ గ్రామానికి చెందిన అల్లెపు సిద్దార్థ్ అనే వ్యక్తి ట్రాక్టర్ నడుపుతుండగా అదుపుతప్పి ప్రమాదవశాత్తు హనుమాన్ విగ్రహాన్ని డీ కొట్టినట్లు గుర్తించామన్నారు. ఈ ప్రమాదానికి కారణం అయిన అల్లెపు సిద్దార్థ్ ను అదుపులోకి తీసుకున్నామని, విగ్రహం ధ్వంసం అయిన స్థలంలో విగ్రహ పునఃప్రతిష్టకు ఆలయ ఈఓ, అర్చకులు, గ్రామపెద్దలు ఏర్పాట్లు చేపట్టారని వివరించారు. ఈసంఘటన కేవలం ప్రమాదవశాత్తు మాత్రమే జరిగిందని, సంఘటన పై పుకార్లను వ్యాపింపచేసినా, కథనాలను ప్రసారం చేసినా, వక్రీకరించి సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెట్టినా వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఎఫ్ ఆర్ వో

**సూర్య-కథలాపూర్**



మండలంలోని దుంపేట గ్రామంలో సోమవారం ఎఫ్ ఆర్ వో పద్మ రావు ఆధ్వర్యంలో అటవి శాఖ భూమిని పరిశీలించారు.దుంపేట గ్రామానికి చెందిన కొంత మంది రైతులు చింతకుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అటవీ శాఖ భూమిని అక్రమించినట్లు అటవి శాఖ అధికారులకు పిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ, పోలీస్ శాఖ సిబ్బందితో కలిసి ఆక్రమణకు గురైందని వచ్చిన ఫిర్యాదు మేరకు అటవి భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మల్యాల రమేశ్, బద్దం కిసాన్ రెడ్డి, మొగిలి, రవి లక్ష్మి, గ్రామస్తులు ఉన్నారు.

# ఐకేపీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీకి వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం దావన్ పల్లె గ్రామానికి చెందిన రైతులు గ్రామంలో సుమారు ఐదు వేల క్వింటాల వరి సాగు చేయబడుతుందనీ, కానీ దానిని విక్రయించ దానికి ఐ కె పి సెంటర్ మంజూరి చేయ దానికి అధికారులు నిరాకరిస్తున్నారని, పండిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అభ్యంతరం లేకుండా ఐ కె పి సెంటర్ మంజూరు చేయించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని గ్రామ రైతులు కోరారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉన్నత అధికారులతో మాట్లాడి,అడిషనల్ కలెక్టర్‌కి ఉత్తరం రాశారు. ఐకెపి సెంటర్ నిర్వహించి, వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి అని లేఖలో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెబ్బస్ మల్లయ్య, శ్రీరాం, సురేష్, సురేందర్,ప్రభాకర్,హంబాజీ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గురువారెడ్డి

**సూర్య జగిత్యాల టౌన్**




ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా జగిత్యాలకు చెందిన ప్రముఖ డాక్టర్ గురువారెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన తెలంగాణా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోన్ -2 ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. గురువారెడ్డి ఎన్నిక కాగా ఆయనను పలువురు అభినందించారు. డాక్టర్ గురువారెడ్డి ని జగిత్యాల కు చెందిన ఐఎంఏ డాక్టర్లు, ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల క్లబ్ కార్యదర్శి పుప్పాల అశోక్, కౌన్సిలర్ నక్క జీవన్, మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్,అల్లాల సరితా రమేష్ రావు, బింగి రవి, రేపల్లె హరికృష్ణ, జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, చిట్ల అంజన్న,చిట్ల లత, నాగిరెడ్డి రజిత,కూచన నాగజ్యోతి,ఎన్నం మంజుల, తదితరులు అభినందించారు.

# పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి

**సూర్య జగిత్యాల**



పదవీ విరమణ ఉద్యోగుల, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 8 మాసాల నుంచి అందక పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,సత్వరం చెల్లించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఎంతోకాలంగా డీఏ, పీఆర్సీ?, ప్రత్యేక ఆరోగ్య స్కీం ఇతర సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. దీపావళి పండుగ దృష్ట్యా పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, అన్ని సమస్యలు పరిష్కరించాలని తమ టి.పి.సి.ఏ. రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో తమ రాష్ట్ర ప్రతినిధులు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, విఠల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, సత్యనారాయణ,దేవేందర్ రావు,నారాయణ, వై.వేణుగోపాల్ రావు, ప్రసాద్, మురళీధర్, కరుణ, విజయలక్ష్మి,వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై తమకు అవగాహన ఉంది

**సూర్య జగిత్యాల అర్బన్**



విద్యారంగ సమస్యలపై తమకు అవగాహన ఉందని సమాజంలో విద్యా వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఎంతగానో ఉందని రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బడుగు బలహీన వర్గానికి చెందిన అభ్యర్థి న్యాంతాబాద్ జనార్దన్ అన్నారు. సోమవారం జగిత్యాలలోని శివాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలే గాని నేటి ప్రభుత్వాలే గాని విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలేదని గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్ చెల్లించలేక రోడ్డుపై బైఠాయించవలసిన పరిస్థితి నెలకొందని తెలిపారు. తమను ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యారంగ సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే గొంతుగా నిలుస్తానని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు. నిర్లక్ష్యానికి గురైనటువంటి వర్గానికి తోడ్పాటు అందించి వారి అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తున్నానని పేద ప్రజల సంక్షేమం కోసం నిరుద్యోగుల కోసం నిరంతరం అహర్నిశలుగా శ్రమిస్తానని జనార్దన్ అభిప్రాయ వ్యక్తం చేశారు. నేటి సమాజంలో పట్టభద్రులు కీలకంగా వ్యవహరిస్తున్నారని నిర్ణయాత్మ కమైన పాత్రలలో నిలుస్తూ ప్రభుత్వాన్ని ఆలోచింప చేస్తుందని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రులు ఓటు నమోదుకు 9505061212, 9505025257 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# కరీంనగర్ జిల్లా తెలంగాణ ఎన్జీవో లందరూ విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలి

## - టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా తెలంగాణ ఎన్జీవోలందరూ విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కరీంనగర్ లో సోమవారం స్టేట్ ఆడిట్ శాఖ అదే విధంగా పోలీస్ శాఖ మినిస్ట్రియల్ ఉద్యోగులు, ఫారెస్ట్ ఉద్యోగులు మెడికల్ డిపార్ట్మెంట్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ టి ఎన్జీవోల్లో సభ్యత్వ నమోదు చేసుకుంటూనే ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఒక డి ఏ పట్ల అసంతృప్తిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేసి చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మొదటి తారీకున జీతాలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.. సాధారణ బదిలీలు చేపట్టడం అదేవిధంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడం ఉద్యోగుల అసంతృప్తిని గమనించిన ముఖ్యమంత్రి రాష్ట్ర జేఏసీ నేతలను చర్చలకు పిలిచి ప్రభుత్వ యొక్క ఆర్థిక స్థితిగతులను



సమూలంగా వివరిస్తూ అందరికీ ఆర్థిక స్థితి గతులు మెరుగు పడగానే అన్ని డిఏలు ఇస్తామని తెలపడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాం కానీ ఒక డిఏతో ఉద్యోగులు సంతృప్తిగా లేరని అన్నారు. అదేవిధంగా మార్చి నాటికి ఒకటి ఇస్తామనడం జనవరి నాటికి మళ్లీ ఒక డిఏ మాకు ఖాతాలోకి వస్తుంది మళ్ళీ నాలుగు డిఏలు పెండింగ్ ఉంటాయి. పిఆర్సి పెండింగ్లోనే ఉంటుంది ఉద్యోగుల కంట్రీ భూషణ్ తో కూడిన ఎంప్లాయ్ హెల్త్ కార్డ్స్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) వెంటనే ఇప్పించాలి మా ఉద్యోగులు జిపిఎఫ్ లోన్లు పిల్లల పెండ్లి ల కోసం ఆరోగ్య అవసరాల కోసం పెట్టుకుంటే సమయానికి బిల్లులు రాక బిడ్డల పెండ్లిలు చేయలేక దావ కండ్ల లో బిల్లులు చెల్లించలేక గంపెడు దుఃఖంతో ఉన్నారు అని అన్నారు. మాకు రావాల్సిన బిల్లులు మాకు వెంటనే ఇప్పించాలి అని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఉద్యోగులందరూ అసంతృప్తితో ఆవేదనతో ఉన్నారని ఈ ప్రజా ప్రభుత్వం రావడానికి మేము ఎంతో కృషి చేశారని ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రజలలో భాగస్వాములేనని ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధులుగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది అని వారన్నారు ఈ కార్యక్రమంలో టి ఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి అర్బన్ అధ్యక్షులు సర్దార్ ఆర్మీ దర్ సింగ్ రూరల్ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్ ఏవి రాజేశ్వరరావు రాధాకృష్ణారెడ్డి జియా నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి శంకర్ వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా చేపట్టండి

**- అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీ లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో ఆశాఖకు సంబంధించిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గానికి మంజూరైన 4.90 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచి సత్వరమే పనులు చేపట్టాలని కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడలు,టాయిలెట్లు, వంటగదుల నిర్మాణ పనులకు 4.90కోట్ల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. ఆయా పనులు చేపట్టేందుకు వెంటనే టెండర్లు ఆహ్వానించాలన్నారు. అర్హులైన టెండరుదారులకు పనుల కాంట్రాక్ట్ అప్పగిస్తూ వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో చేపట్టిన పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్లు చంద్రశేఖర్ (కరీంనగర్), భూమేశ్వర్ (సిరిసిల్ల) డీఈలు మంజుభార్గవి, రవి ప్రసాద్ తోపాటు ఏఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకుపై తండ్రి ఆర్డీవోకు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల అర్బన్**



పోషించక, వేధింపులకు గురిచేస్తున్న కొడుకు,కోడలు పై మల్యాల మండలం రామన్నపేట కు చెందిన పంజాల దుంపేటి (66) అనే వృద్ధ తండ్రి ఆర్డీవోకు ఫిర్యాదు చేశాడు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ను కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. సోమవారం ఈ సందర్భంగా ఆ తండ్రి, సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడితో కలిసి విలేకరులతో మాట్లాడారు. తన కుమారుడు పంజాల లక్ష్మణ్ ,కోడలు కవిత నిరదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా భార్య లస్మవ్వ ను సైతం నా కొడుకు వేధింపులకు మానసిక క్షోభతో 3 ఏళ్ల కింద మరణించినట్లు చెబుతూ విలపించాడు. పెద్ద మనుషుల నా పోషణ నిమిత్తం ప్రతి 6 నెలలకు రూ.50 వేలు ఇవ్వాలని తీర్మానం చేసినా కొడుకు ఇవ్వకుండా నా స్వార్జిత రెండు గుంటల భూమిని, కల్లు దుకాణం రూ.17 లక్షలకు అమ్ముకున్నాడని అట్టి డబ్బులు కూడా నాకు ఏమీ ఇవ్వలేదని, ఇంకా నాకున్న పొలం ఒక ఎకరం ను సైతం నా పోషణ ఖర్చుల కోసం అమ్ముకుందామని ప్రయత్నిస్తే అడ్డు పడుతున్నాడని,నా స్వార్జిత ఇంటిలోనే నా కొడుకు,కోడలు నివసిస్తు, నన్ను పోషించకుండా కొట్టుతూ నానా వేధింపులకు గురిచేస్తున్న నా కొడుకు కోడలుతో ప్రాణ భయం ఉందని, వారిని నా ఇంటిలో నుంచి వెళ్లగొట్టి, నాకు పోషణ,వైద్య ఖర్చులు నా కొడుకు తో ఇప్పించాలని తగు చర్యలు నా కొడుకు, కోడలుపై తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను వెడుకున్నామన్నాడు. ఈ విషయం ఆర్డీవో కేసు నమోదు చేశారని, సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తనకు సాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తండ్రి పంజాల దుంపేటి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆ సంఘ ప్రతినిధులు ప్రకాష్ రావు,విష్వనాథం,సతీష్ రాజ్,ఎం.డి.యాకూబ్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించాడు. వివరాల్లోకి వెళితే బెజ్జంకి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఎలా నరేష్ బాబు(30) అనే యువకుడు రోజులాగే విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా కొత్తపెల్లి వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా రాంగ్ రూట్ లో వచ్చిన వాహనం ఢీకొట్టగా తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చేరాడు, పది రోజులపాటు చికిత్స పొందుతూ మరణించాడు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# తెలంగాణ ప్రజలు మీకు తాగుబోతుల్లాగా కనబడుతున్నారా సంజయ్?

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య-కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీకు తాగుబోతు లాగా కనపడుతున్నారా? సంజయ్ అని నిల దీశారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పత్రికా విలేకరితో ఒక మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడడన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సమాజం మీకు తాగుబోతులుగా కనిపిస్తున్నారా? అని ఎమ్మెల్యే నిలదీశారుమీ ఇళ్లలో కుటుం బ సభ్యులందరూ కూర్చుని తాగే సంస్కృతి మీకు ఉందేమో కానీ తెలంగాణ సమాజానికి దీన్ని అంట కట్టకండి అని అన్నారు. విలేకరుల పట్ల ఎందుకు అంత ఉద్రేకంగా ప్రవర్తిస్తున్నాడో ఎమ్మెల్యే సంజయ్కి కూడా అర్థం కావ దం లేదని ఆయన మానసిక రుగ్మత బయట పెట్టుకున్నాడని కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా తమకు ఇటీవల మెట్టుపల్లి కి చెందిన ఒక వైద్యుడు చెప్పిన విషయం జువ్వాడి కృష్ణారావు విలేకరుల కు చెబుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మానసిక రుగ్మతతో బాధపడుతు న్నారని ఒకే విషయాన్ని పలు సందర్భాల్లో పలుమార్లు చెబుతూ పలుమార్లు ఖండిస్తూ ఉంటాడని కొన్ని విషయాలపట్ల ఉద్రేకంగా ఊగిపోతుంటాడని ఆ తర్వాత ఆ విషయాలను పూర్తిగా మర్చిపోతాడని ఇతనికి సరైన చికిత్స అవసరమని ఆ వైద్యుడు సూచించినట్లు తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ తక్షణం నీకున్న మానసిక రుగ్మతకు చికిత్స తీసుకోమని లేకపోతే నీ ప్రవర్తన ఇలాగే ఉంటే పత్రికా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ పరువు తీస్తున్నాడని ఎమ్మెల్యేని జువ్వాడి కృష్ణారావు దుయ్యబట్టారు.


# రాత్రి వేళ బస్‌లు లేక దినసరి కూలీలకు ఇక్కట్లు

**సూర్య ముస్తాబాద్**

2019 సంవత్సరం నుండి కొవిడ్ కారణం చెప్పి 5 సంవత్సరాలు గా సిరిసిల్ల నుంచి ముస్తాబాద్ కు వెళ్ళే బస్ లు రాత్రి 7 వరకే చివరి బస్ కావడం వలన చాలా మంది దినసరి కూలీలు,విద్యార్థులు ఆసుపత్రులకు,వివిధ పనులకు వెళ్ళే వారు,ఆ రాత్రి సిరిసిల్ల బస్టాండ్ లో నిద్ర చేసి ఉదయం ఇంటికి వస్తున్నారు. ఇలా గత 5 సంవత్సరాల నుండి ఇలా ఎన్నో ఇబ్బందుల పడుతున్నా ఇప్పటివరకు అధికారులు స్పందించడం లేదని, రాత్రి 9కి ఒక్క బస్ వేస్తే ఈ సమస్య వుండదని, ముస్తాబాద్ నుండి వెళ్ళే దినసరి కూలీలు వాపోతున్నారు. ఇక నైనా అధికారులు స్పందించి ఒక బస్ ను రాత్రి వేళ 9 గంటల కు వేస్తే సమస్య తీరుతుందని కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# దీక్షను విరమిస్తూ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన తాజా మాజీ సర్పంచ్‌ల జేఏసీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ ఆధ్వర్యంలో సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని తలపెట్టిన రిలే నిరాహారదీక్షలు 11వ రోజుకు చేరగా, తాత్కాలికంగా దీక్ష విరమణ చేస్తూ భవిష్యత్తు కార్య చరణ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సర్పంచులకు రావాల్సిన పాత బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు11వ రోజుకు చేరాయి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో సమ్మెను మరింత ఉధృతం చేసే దిశగా దీక్షలను సోమవారం విరమించారు. భవిష్యత్ కార్యాచరణను వారు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్ మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించకుంటే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తామని,అమరణ నిరాహార దీక్ష చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు గుంటి వేణు,బిజెపి పార్టీ మాజీ సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్,బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు అరుకాల రమేష్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ లు నిమ్మరసం ఇచ్చి మాజీ సర్పంచ్‌ల దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్,ప్రధాన కార్యదర్శి దుమ్ము అంజయ్య, ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి,గౌరవ సలహాదారులు చాకలి రమేష్,బొజ్జం మల్లేశం, కార్యదర్శులు కోల నరసయ్య,గున్నాల లక్ష్మణ్,చల్ల నారాయణ,సంయుక్త కార్యదర్శులు గాండ్ల సుమతి, తాడేపు ఎల్లం,కీర్తి రెడ్డి వెంకట నరసింహారెడ్డి, మడిగల రవీందర్,కార్యవర్గ సభ్యులు చిట్నేని శ్రీనివాసరావు,తంపుల సుమన్,రాచారి రాజేశం, సోషల్ మీడియా కన్వీనర్ ఆరె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఏసిపి

**సూర్య వీణవంక**



వీణవంక మండలంలో గల రౌడీ షీటర్లం దరిని ఏసిపి శ్రీనివాస్ జీ ఏసిపి కార్యాలయం హుజురాబాద్ కు పిలిపించుకొని వారి ప్రవర్త న తీరుపై, భవిష్యత్తులో మసులుకోవాల్సిన తీరుపై, సమాజం పట్ల, ప్రభుత్వం పట్ల అనుసరించాల్సిన పద్ధతులను, తెలియజేశారు. ఆయా గ్రామాల్లో పండుగలు, ఉత్సవాలు జరిగినప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, రాబోయే సాధారణ ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు సృష్టించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని, చట్టానికి లోబడి నడుచుకోవాలని పేర్కొన్నారు. లేనిచో కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఎలాంటి నేరాలు చేయకుండా, మంచి నడవడిక కలిగి ఉన్న రౌడీషీటర్ల పై ఎలాంటి ఇబ్బందులు ఉండవని, పోలీసులకు అవసరమైనప్పుడు కబురు చేయగానే తప్పనిసరిగా హాజరు అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రౌడీ షీటర్ లతో పాటు జమ్మికుంట రూరల్ సిఐ కోరే కిషోర్, వీణవంక ఎస్ఐ తోట తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కులకు కృషి

## - ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

సూర్య వేములవాడ

ఉపాధ్యాయుల హక్కులకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మరియు రుద్రంగి మండలాలలోని అన్ని గ్రామాలు, పట్టణములు తదితర ప్రాంతాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ కొంతమంది డిగ్రీ ఉండి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గురించి సరైన అవగాహన లేక నాకు గతంలోనే ఓటు ఉంది.అది ఇప్పుడు ఓటు వెయ్యడానికి పనికి రాదనే సంగతి చాలా మందికి తెలియడం లేదని వివరించారు.కాబట్టి అందరూ కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాలని తెలియజేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 100కి పైగా ప్రైవేట్ పాఠశాలలున్నాయి.ప్రతి గల్లీలో ఉన్నటువంటి పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులకు కూడా



ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి అని అన్నారు.గ్రామ గ్రామాన అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఎందుకంటే ఎంతోమంది పేద విద్యార్థులు విద్యా ఉద్యోగాల కోసం పోటీపరీక్షలకు ప్రిపేర్ అవవలసిన అవసరం ఉంటుంది అందరూ కూడా వేలాది రూపాయలు ఖర్చు చేసి పుస్తకాలు కొనలేరు కాబట్టి ప్రతి లైబ్రరీలో కూడా వేలాది పుస్తకాలని వారికి అందుబాటులోకి తీసుకొచ్చి ఉచితంగా చదువుకొని ఉన్నత విద్యను ఉద్యోగాన్ని పొందే విధంగా సహకరిస్తానని తెలియజేశారు. అలాగే స్టడీ సెంటర్స్ కూడా ఏర్పాటుచేసి రిసోర్స్ పర్సన్స్ ద్వారా క్లాసెస్ చెప్పించి,మంచి ఉద్యోగాలు పొందేలా నిరుద్యోగులకు సహకరిస్తానని తెలియజేశారు. ఉద్యోగులు రిటైర్ అయ్యేవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావట్లేదు వాటి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటు నగేష్ ట్రస్మా రాష్ట్ర బాధ్యులు, ట్రస్మా రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ట్రస్మా రాజన్న సిరిసిల్ల కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీగద గణేష్, కరీంనగర్ జిల్లా ట్రస్మా కార్యనిర్వాహక అధ్యక్షులు ముసిపట్ల తిరుపతి రెడ్డి, చందుర్తి మండల అధ్యక్షులు కొడగంటి గంగాధర్, ఉపాధ్యక్షులు ఏనుగుల కృష్ణ, పత్తిపాక నాగరాజు, రాజూరి సద్గుణ చారిబీ రుద్రంగి మండల ట్రస్మా అధ్యక్షులు ఎలిగేటి నరేష్, ఉపాధ్యక్షులు అంబాటి శ్రీనివాస్, బాబు నంబియా వీరితో పాటు వందలాది మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ట్రస్మా బాధ్యులు, మీడియా ప్రతినిధులు, పుర ప్రముఖులు, పట్టభద్రులు స్థానికులు వేలాది మంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట చిరు వ్యాపారులను రోడ్డున పడేయడం సరికాదు

## - ఆ వ్యాపారులకు న్యాయం జరగకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

సూర్య-గోదావరిఖని

సింగరేణి అధికారులు అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరువ్యాపారులు వ్యాపారాలు చేసుకునే నిర్మాణాలను కూల్చివేయడం సరికాదని, అంద రికీ ప్రత్యమ్నాయ మార్గం చూపించాలని అందు లో సమన్యాయం పాటించాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ సూచిం చారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకుతెరువు కోసం పొట్ట చేత పట్టుకొని ఎన్నో ఏళ్ల క్రితం ఇక్కడికి వలస వచ్చి చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి షెడ్ లను అభివృద్ధి కోసం కూల్చివేయడం సమంజసమే అయినప్పటికీ, వారికి ఉపాధి మార్గాలు కూడా చూపించాలని డిమాండ్ చేశారు. సింగరేణి అధికారులు చిరు వ్యాపారులకు సమన్యాయం జరిగేలా చూడాలని లేదంటే బీఆర్ఎస్ పార్టీ చిరు



వ్యాపారులకు అండగా నిలుస్తుందని వారి తరఫున పోరాటాలు చేసేందుకు కూడా వెనుకాడేది లేదని హెచ్చరిం చారు. గోదావరిఖని పట్టణంలోని హనుమాన్ నగర్, శివాజీనగర్, గాంధీనగర్, ఓల్డ్ అశోక టాకిస్ తదితర ఏరియాల్లో చిరు వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్న వ్యాపారులకు ముందస్తు సమాచారం లేకుండా, వారికి కనీస సమయం ఇవ్వకుండా దౌర్జన్యంగా వారి దుకాణాలను కూల్చడంతో వ్యాపారస్తులు మానసిక ఆవేదనకు, భయ భ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. రోజువారీ వ్యాపారాలు చేసుకుంటేనే పూట గడిచే ఆ పేద కుటుంబాలను రోడ్డుమీద పడేయడం సరికాదని, చిరు వ్యాపారస్తులకు న్యాయం జరగకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని చందర్ మరో మారు హెచ్చరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రూ.100 కోట్ల నిధులతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో త్రాగు నీరు, డ్రైనేజీ సమస్యలను తీర్చడం జరిగిందని, టియుఎఫ్ఐడిసి నిధులతో మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ వంతు కృషి చేశామని చెప్పారు. ప్రజల సమస్యలు ఏంటో తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, అభివృద్ధి పేరిట చిరు వ్యాపారులను రోడ్డున పడేయడమేనా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి అని చందర్ ప్రశ్నించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి, నాయకులు అచ్చే వేణు, నారాయణ దాసు మారుతి. చల్లగురుగుల మొగిళి, చెలుకలపల్లి శ్రీనివాస్, ఆడప శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, మహేందర్, శేషగిరి, వెంకన్న, చింటూ, నిట్టూరి రాజు, నీరటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అశా వర్కర్ల పనిభారం తగ్గించాలి

సూర్య సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల అర్బన్,మండలాలలోని ఆశా వర్కర్లతో అదనపు పనులు చేయిస్తూ పని భారం మోపుతూ వేధిస్తున్న సిబ్బందిపై పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సిఐటియు కార్యదర్శి కోవడం రమణ తెలియజే స్తూ జిల్లాలో వైద్య,ఆరోగ్య శాఖలైన గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సిబ్బందికి హెల్పర్స్ గా ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తూ అనునిత్యం సేవలిం దిస్తున్న ఆశా వర్కర్లని ఉన్నతాధికారులు,అధికారులు పని భారం మోపుతూ వేధింపులకు గురిచేస్తున్నారన్నారని అన్నారు.వైద్య,ఆరోగ్య శాఖలో పని చేసే దిగువశ్రేణి ఉద్యోగులు ఆశాల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఊపిరి ఆడకుండా ఆశాలకు సంబంధం లేని అదనపు పనులను వారితో చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జిల్లాలో ఆశాలు చేసిన లెప్రసి,పల్స్ పోలియో,కంటి వెలుగు,ఎన్నికల డ్యూటీలకు సంబంధించి పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నే బీసీజి సర్వేలు చేయాలని వేధించడం జరుగుతుందని చెప్పారు.ఈ విషయంపై జిల్లా వైద్యాధికారి,జిల్లా కలెక్టర్ ను కలిసిన విన్నవించడం జరిగిందని అయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల అర్బన్,పిహెచ్ సిలలో కొంతమంది ఏఎన్ఎంలు వారు చేయాల్సిన ఆన్లైన్ పనులను కూడా ఆశాలతో చేస్తున్నారని వారు చెప్పిన పనులు చేయకుంటే ఏఎంసీ, ఎన్సిడి,ఇతర సర్వేల టార్గెట్ల పేరుతో బిల్లులను చేయమని బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆశాలతో అదనపు పనులు చేయించకుండా వారిని ఇబ్బందులకు గురి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని,ఆశా వర్కర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారి డిమాండ్ చేశారు.

# గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సూర్య మంథని

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనీ మంథని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ సిబ్బంది ధర్నా నిర్వహించి ఎంపిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగామ నర్సింగ్ మద్దతు తెలియజేశారు. అనంతరం జనగామ నర్సింగ్ మరియు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి రెండవ పిఆర్సి వర్తింపజేసి వేతనాలు పెంచాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి బకాయి వేతనాలు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ప్రకటించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది మాసాలు గడుస్తున్న ఒక సమస్య కూడా పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామపంచాయతీ సిబ్బంది తరఫున పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కాజీపేట అశోక్, గుజ్జుల వెంకటేష్, మిట్ట శ్రీనివాస్, పసుల సంతోష్, గద్దలనవీన్,వేల్పుల లింగయ్య,పిడుగురాళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు

సూర్య, ఎల్లారెడ్డిపేట



పొట్ట చేత పట్టుకొని రాష్ట్రాలు దాటి బొప్పాపూర్‌లోని మట్టి ఇటుకల బట్టీలో పనిచేయడానికి వచ్చిన చిత్రంజన్ నెల రోజులు గడువక ముందే సోమవారం ఓ ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే బొప్పాపూర్ గ్రామానికి చెందిన బొమ్మన వేణి ప్రసాద్ తన పని నిమిత్తం తన భార్య బొమ్మన వేణి సంధ్య, కూతురు ప్రియలతో కలిసి ద్విచక్ర వాహనంపై కామారెడ్డి వెళ్లి తిరిగి బొప్పాపూర్ కి వస్తుండగా ఇటుక బట్టిలో కూలీగా పనిచేస్తున్న చిత్రంజన్ గొల్లపల్లిలో నిత్యవసర సరుకులు తీసుకుని బొప్పాపూర్ లోని ఇటుక బట్టీల వైపు కాలి నడకన వెలుతుండగా బొమ్మన వేణి ప్రసాద్ ద్విచక్ర వాహనం (టిఎస్ 23 బి 4984)తో చిత్రంజన్‌ను ఢీ కొట్టాడు. ద్విచక్ర వాహనంపై వస్తున్న ప్రసాద్, సంధ్య, ప్రియలకు గాయాలు కాగా వారిని ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చిత్రంజన్ కి తీవ్ర గాయాలు కాగ పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన చిత్రంజన్ తమ రాష్ట్రంలో ఉపాధి కరువై పొట్ట చేతన పట్టుకొని బతుకు జీవుడా అంటూ బోప్పపూర్ శివారులోని లోని మట్టి ఇటుకల బట్టిలో పనిచేయడానికి నెల రోజుల క్రితమే వచ్చాడు. ఇంతలోనే ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలయ్యి ఆస్పత్రి పాలయ్యాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# అనుమతి రద్దయిన, పేరు మార్చి వైద్యం

సూర్య, హుజురాబాద్



భృణ హత్య జరిగిన నేపథ్యంలో హుజురాబాద్ పట్టణంలోని మాధవి నర్సింగ్ హెూమ్ అనుమతి రద్దయినప్పటికీ పేరు మార్చి వైద్యం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని సోమవారం డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శారదకు టిఆర్ఎస్ నాయకులు మోరే మధు వినతి పత్రం అందజేశారు. అనుమతి లేకుండా పేరు మార్చి వైద్యం చేస్తూ ప్రజలను మోసం చేయడాన్ని అరికట్టాలని ఆ వినతి పత్రంలో కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సూర్య, వీణవంక



వీణవంక మండలం లోని వీణవంక, కనపర్తి, చల్లూరు, ఇప్పలపల్లి, మామిడాలపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సోమవారం ప్రారంభించారు. వరి ధాన్యం ఏ గ్రేడుకు రూ. 2320, కామన్ రకానికి రూ. 2300 మద్ధతు ధరతో పాటు, సన్న ధాన్యం కు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుంద న్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఘన శ్యాం, శ్రీకాంత్, తిరుపతి, వీవో అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

# మా అనాధ వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో సోమవారం పి హెచ్ సి లింగన్నపేట వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బిపి, షుగర్ నేత్ర పరీక్షలు 25మంది కి నిర్వహించగా కంటి అద్దాలు దంత చికిత్సలు నిర్వహించి అవసరం ఉన్నవారికి అద్దాలు మందులు పంపిణి చేశారు.పి హెచ్ సి వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి నేత్ర వైద్య నిపుణులు ప్రకాష్ దంత వైద్య నిపుణురాలు సారా, డాక్టర్ అఖిల్ సి హెచ్ ఓ రమేష్ ఆశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్ ఏ ఎన్ ఏం విజయ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులకు చీరల పంపిణీ

సూర్య వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం సేవాకార్యక్రమాలే కాకుండా వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలను, నైటీలను పంపిణీ చేశారు. సోమవారం కరీంనగర్ భవిత వృద్ధాశ్రమాన్ని ట్రస్టు సభ్యులు సందర్శించి వృద్ధులతో మాట్లాడి వారు కట్టుకోవడానికి చీరలు, నైటీలను పంపిణీ చేశారు. 40 వృద్ధులకు చీరలు, 8 మందికి నైటీలను పంపిణీ చేసినట్లు ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వైజాగ్ వాస్తవ్యులు ట్రస్ట్ సభ్యులు కొడిమ్యాల వెంకట రాములు లత దంపతులకు ట్రస్టు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేలా ప్రోత్సాహం

**-అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ -విద్య, వైద్యం, క్రీడలపై ప్రత్యేక దృష్టి**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**2 సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేయడమే కాకుండా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్కూల్, గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్-17 బాలుర, బాలికల వాలీబాల్ టోర్నమెంట్ ను రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం



జరిగిందని, ఈ యూనివర్సిటీ క్యాంపస్ ను ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలుండేలా అప్‌గ్రేడ్ చేయాలని చూస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి దక్షిణ కొరియా దేశంలో పర్యటించినప్పుడు సియోల్ లోని కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించడం జరిగిందని, ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్స్ యూనివర్సిటీ అని వివరించారు. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, అందులో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివ ర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్లు సాధించడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. భవిష్యత్ ఒలింపిక్ ఛాంపియన్లకు శిక్షణ ఇచ్చేలా తెలంగాణ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీకి సాంకేతిక భాగస్వామ్యంగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సేవలు వాడుకునే అవకాశం ఉందని తెలిపారు. పదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పిఈటిలకు ప్రమోషన్లు రాక నానా ఇబ్బందులు పడడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్ల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని, ఒక్కొక్కటిగా ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందని మంత్రి వివరించారు. తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్యా, వైద్యం, క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు తమ ప్రభుత్వ హాయంలో ప్రయోజనం చేకూరుతుందని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు.

# సింగరేణిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష

**-తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య -నవంబర్ 12న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ ప్రారంభం-**

**-సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ప్రకటన**

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి లైజన్ ఆఫీసర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని, ప్రమోషన్లు, పోస్టింగులలో ఈ వర్గాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం మధ్యాహ్నం జరిగిన కమిషన్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్, కమిషన్ సభ్యులు, సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఉద్యోగ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అధికారులకు ప్రమోషన్లు కల్పించే కమిటీలలో, రక్షణ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ కులాల నుంచి కనీసం ఇద్దరిని సభ్యులుగా చేర్చాలని



సూచించారు. తద్వారా ఆ కులాల వారికి అన్యాయం జరగకుండా చూసి అవకాశం ఉంటుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాలను ప్రతీ జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేయాలని, అవసరమైతే ఈ విషయంలో ప్రభుత్వం తరఫున మాట్లాడి సహకరిస్తామని వివరించారు. సింగరేణి సంస్థ చైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ ఇప్పటికే అన్ని రకాల సమస్యలను సమర్థంగా పరిష్కరిస్తున్నారని, కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలను కూడా పరిష్కరించాలని సూచించారు. అలాగే సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కమీషన్ ఛైర్మన్ సూచించిన విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ తో పాటు సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్. డి. ఎం.సుభాని, జీఎంలు శామ్యూల్ సుధాకర్ కవిత నాయుడు, మిస్ బెనడిక్ట్ నికోలస్, ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్, ఎస్టి చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, జీఎంలు సురేష్ బాబు, బండి వెంకటయ్య, సూర్యనారాయణ, డీజీఎం పర్సనల్ అజయ్ కుమార్ ఇంకా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నాయకులు, ఏరియాల లైజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**- భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణంలి**

**సూర్య వేములవాడ**
వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. ఉదయం తలనీలాలు సమర్పించిన భక్తులు ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, కోడె మొక్కు చెల్లింపుకై గంటల తరబడి క్యూ లైన్ లో నిల్చుని కోడే మొక్కలు చెల్లించుకున్నారు. కళాభవన్ లో స్వామి వారి కళ్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో స్వామివారికి గర్భాలయంలో భక్తులచే నిర్వహించే అభిషేకాలను అన్న పూజలను రద్దు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో వినోద్ రెడ్డి అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాజన్నను సోమవారం 49355 భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



# విద్యార్థులకు ఉచిత దంత, రక్త పరీక్షలు

**- ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**
మంథని పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఉచిత డెంటల్ -



రక్త పరీక్షల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆరోగ్య పరమైన మంథని మన లక్ష్యంతో అందరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. పిల్లల దంతాల సమస్యలకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని,దీర్ఘ కాలిక వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు . ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నత స్థాయిలో అభివృద్ధి సాధించాలని, చదువు లేకపోతే జరిగిన అరాచకాలు ఎన్నో చూశాం అని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఎదగాలని, మరొక పదిమందిని తయారు చేయాలని సూచించారు.మంథని ప్రాంతాన్ని సరస్వతీ కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణా కావాలని, అందులో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు.రామగిరి ఖిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదు కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మంథని లోని పురాతన దేవస్థానమైన గౌతమేశ్వర ఆలయానికి రెండు కోట్ల నిధులు మంజూరు చేసి,మంథని ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం అన్నారు. ఈ కార్య క్రమంలో పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, ఎన్ టి పి సి డైరెక్టర్, రోహిణి ఫౌండేషన్ అధికారులు, కార్యకర్తలు మరియు మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వీణవంకలో ఎమ్మెల్యే ఇంటి ముందు దళిత బంధు లబ్ధిదారుల ధర్నా

**సూర్య, వీణవంక**
రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేసి మమ్మల్ని ఆదుకోవాలని కోరుతూ నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారులు సోమవారం వీణవంకలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి ముందు ధర్నాకు చేశారు. వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులు వీణవంకకు చేరుకుని ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన తెలుపగా వీణవంక మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి వారి వద్దకు చేరుకుని దళిత బంధు రెండవ విడత నిధులు విడుదల చేయాలని, మీ కోసం అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడాడని అన్నారు. నిధులు విడుదల చేయాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమైతే మీకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన తెలపడం సరైంది కాదని అన్నారు. మీ సమస్య పరిష్కారం కోసం మీరు ఏం చేసినా ఎమ్మెల్యే మీ ముందు ఉండి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాడని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫోన్ లో లబ్ధిదారులతో మాట్లాడారు. దీపావళి పండుగ తర్వాత కలెక్టర్ వద్దకు పోదాం మీ ముందు ఉండి పోరాటం చేసి మీకు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. దీంతో లబ్ధిదారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూర్, కొనాపూర్, సూరంపేట గ్రామాలలో సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండ నిర్వాహకులు అన్ని వసతులు కల్పించాలని సూచించారు. రెట్కతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించి మద్దతు ధర ను పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, పిసిసి కార్యవర్గ సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,, కడారి మల్లేశం, భూషణ్ రెడ్డి,అయిలయ్య,రాజమల్లు,చంద్రమోహన్ రెడ్డి,దూమాల నర్సయ్య,దాసరి లక్ష్మణ్, బొజ్య నాయక్,అజయ్,కవ్వం మధు, శ్రవణ్,, గణేష్,మహేష్,మ్యాక రమేష్,గోల్కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతికి ఆస్కారం లేదు

**-అక్రమాలు కనిపిస్తే విజిలెన్స్ దృష్టికి తీసుకురండి**

**-విజిలెన్స్ వారోత్సవాల సభలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి ఎం సుభాని**

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థను పూర్తి అవినీతి రహితంగా, అక్రమాలకు తావు లేకుండా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీలతో పనిచేయాలని, దృష్టికి వచ్చిన అక్రమాలపై విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం నాడు జరిగిన విజిలెన్స్ వారోత్సవాల ప్రతిజ్ఞ స్వీకార కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తిలో, సంక్షేమంలో దేశంలోనే ఆదర్శప్రాయంగా ఉంటోందని, అదేవిధంగా నీతి నిజాయితీలో కూడా ఆదర్శవంత కంపెనీగా దీనిని నిలపాలని కోరారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగ నియామక ప్రక్రియలో పారదర్శకత కోసం మొట్టమొదటిసారిగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ లను నిర్వహించారని, కారుణ్య ఉద్యోగ నియామకల్లో అవినీతి నిరోధకానికి కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు కూడా అవినీతి నిర్మూలనలో, అక్రమాలను అరికట్టడంలో తమ వంతు బాధ్యతగా విజిలెన్స్ శాఖకు సమాచారం ఇవ్వాలని, సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, జనరల్ మేనేజర్లు, శామ్యూల్ సుధాకర్, కవిత నాయుడు, మిస్ బెనడిక్ట్ నికోలస్, కృష్ణయ్య, సురేష్, సింగరేణిలోని వివిధ విభాగాల అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



# పొన్నం ఎక్కడికి ఎమ్మెల్యే.

## - మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్



**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలోని సోమవారము విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం నుండి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా మంత్రి పదవి పొంది, హుస్నాబాద్ నియోజకవర్గము కాంగ్రెస్ నాయకులను పట్టించుకోక, హుస్నాబాద్ నియోజకవర్గంలో గెలిచాడా లేక కరీంనగర్ నుండా అనేది అర్థం కాక ప్రజలు అపోహ పడుతున్నారని,హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులపై చిన్న చూపు చూస్తూ కరీంనగర్ నేతలకు ప్రాధాన్యత ఎక్కువ ఇస్తున్నట్లు తెలిపారు, హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మాతా శిశు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి, గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణము ఎక్కడ వేసిన గొంగళి అక్కడి లాగానే ఉంది. ప్రాజెక్టు ముప్పు రైతులకు ఎకరానికి 30 లక్షలు ఇస్తానని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మర్చిపోయారని మరోసారి గుర్తు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల నుంచి, వారి కాంగ్రెస్ నాయకుల నుంచి కూడా ఒక నానుడిలా మాట వినిపిస్తుందని, కరీంనగర్ లో గెలిచినట్లు మంత్రి అపోహ పడుతున్నారని, హుస్నాబాద్ లో గెలిచినట్లు కనిపించడం లేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎద్దేవ చేశారు. కరీంనగర్ వాళ్లను హుస్నాబాద్ కు పదే పదే రప్పించి ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. కరీంనగర్లో గెలిచిన ఎమ్మెల్యేలా మాట్లాడవద్దని, హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి గెలిచిన పొన్నం హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ పాటుపడాలని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా ప్రయోజనాల కోసం ఇంకా ప్రారంభించాల్సినటువంటి నాలుగైదు కార్యక్రమాలు ఉండగా వాటిపై ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. హుస్నాబాద్ లో మాతా శిశు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా వరి తగతిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈప్రాంత వాసులకు వెసులుబాటు కల్పించేలా మాతా శిశు కేంద్రం చాలా కీలకమైనదని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన పొన్న ప్రభాకర్, మంత్రి కావడంతో మొదటిసారి నియోజకవర్గానికి మంత్రి పదవి వరించడంతో ఎంతో బలంగా హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని ఆశించినప్పటికీ, గడచిన 10నెలల కాలంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని చెప్పారు. హుస్నాబాద్ మెట్ట ప్రాంత వరప్రదాయిని అయిన గౌరవెల్లి ప్రాజెక్టు కాలువను నిర్మాణం కోసం సర్వే చేయడం జరిగిందని గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ అయిందని, ఇందులో భూమిని కోల్పోతున్న రైతాంగానికి ఎకరాకు కేవలం 11లక్షల రూపాయలు మాత్రమే ఇస్తారని ప్రచారం జరుగుతోందని, ఆనాడు గౌరవెల్లి ప్రాజెక్టు రైతులను ఉద్దేశించి మాట్లాడిన ప్రస్తుత మంత్రి పొన్న ప్రభాకర్ ఎకరాకు 30లక్షలు ఇప్పిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. పచ్చివడ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు మందకొండగా జరుగుతున్నాయని వేగవంతంగా జరిగే రైతుల విక్రయించిన ధాన్యానికి డబ్బులను త్వరితగతిన అందించేట్లు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిగురుమాడి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,చిగురు మామిడి మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలోని హక్కులను ఎరుకల కులస్తులు సద్వినియోగం చేసుకోవాలి

**- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు: లోకిని రాజు**

**సూర్య - మానకొండూర్ :**



రాజ్యాంగంలోని హక్కులను ఎరుకల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు అన్నారు. సోమవారం మానకొండూరు మండల కేంద్రంలో ఎరుకల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రాజు హాజరయ్యారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా రేవెల్లి రాజలింగం, మండల అధ్యక్షులు బండి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి లోకిని తిరుపతి, ఉపాధ్యక్షులు జాంతు రాజేశం, రేవెల్లి బాలయ్య,కట్ట లక్ష్మణ్, కోశాధికారి సార్ల ఓదెలు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు రేవల్లి శారద, మహిళ విభాగం సభ్యులు కుర్ర రాజవ్వ, ఒదవ్వ, సమ్మవ్వలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మాట్లాడుతూ ఇండ్లు లేనివారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినిగం చేసుకోవాలని సూచించారు. ఎరుకల కులస్తులు ఏకతాటిపై ఉంటేనే హక్కులు సాధించడంలో విజయవంతం అవుతామని ఆయన పిలుపు నిచ్చారు. సబ్సిడీపై పందులను అర్హులందరికీ మంజూరు చేయాలని అన్నారు. ఎరుకల నాంచారమ్మ ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని ఆయన కోరారు.

# నల్ల బ్యాడ్జీలతో ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

**- నిబంధనల మార్పుతో పాలసీదారులకు ఇబ్బందులు**

**సూర్య, హుజురాబాద్**



ఎల్ఐసి మార్పు చేసిన నిబంధన మూలంగా పాలసీదారులు, ఏజెంట్లు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో ఏజెంట్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి అభివృద్ధిలో ఏజెంట్ల పాత్ర కీలకమని కానీ ఇటీవల సంస్థ మార్పులు చేసిన నిబంధనల వల్ల పాలసీదారులతో పాటు ఏజెంట్లు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కమిషన్లలో మార్పులు, పాలసీ దారులపై జిఎస్టి తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎల్ఐసి కి దూరమవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంస్థ పునరాలోచించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లియాఫీ సంఘం నాయకులు పంజాల ప్రభాకర్, చందుపట్ల నరసింహారెడ్డి, దేవల్ రెడ్డి, సంపత్ రావు, ఒగ్గు రమేష్, వెంకటేశ్వర్లు, తిరుపతి, రమేష్, సాంబశివరెడ్డి, రాజమల్లు, బాలసాని రవీందర్, శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణ దాతలు గా నిలవండి

**- పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**

**- పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో మెగా రక్తదాన శిబిరం**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యూనిఫామ్ సర్వీస్ కు చెందిన అమరవీర జవానులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేయ డానికి అందరూ ముందుకు రావాలని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసే ప్రాణ దాతలుగా మారాలని అన్నారు. అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయ్యారని రక్తదానం ప్రాణదా నంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 519 మందిని సిపి ప్రత్యేకంగా అభినంది ంచారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఏసిపి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపెల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, లయన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలకి బీటెక్ ఈవినింగ్ కళాశాలకు అనుమతి...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలకి బీటెక్ ఈవినింగ్ కళాశాలకు అనువ ుతి లభించినట్లు కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ , డైరెక్టర్ ఎడవల్లి నవత , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తోడుపునూరి శ్రీనివాస్ లు ఒక ప్రకట నలో తెలిపారు. తమ కళాశాలకు 2024- 25 సంవత్సరమునకు గాను బీటెక్ మెకానికల్ బ్రాంచ్ లో ఈవినింగ్ కళాశాలకు అనుమతి లభించిందని, ఏఐసిటిఇ , జేఎన్టీయూ హైదరాబాద్ వారు కళాశాలకు అనుమతి ఇచ్చినట్టు తెలి పారు. డిప్లమా మెకానికల్ చదివి ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉద్యోగం చేస్తున్న వారు నవంబర్ 7వ తారీఖున జెఎన్టీయూహెచ్ హైద రాబాద్లో పూర్తి సర్టిఫికెట్లు మరియు పనిచేస్తున్న కంపెనీ అనుమతి పత్ర ంతో కౌన్సిలింగ్ కి హాజరు కావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంతంలో ఉద్యోగం చేస్తున్న వారు ఉపయోగించుకొని తమ ఉద్యోగ పురోగతికి ప్రమోషన్ల కోసము ఈ సదవకాశాన్ని ఉపయోగించు కోవచ్చని తెలిపారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు.

**- మెరుగైన వైద్య సేవలందించాలని అధికారులకు అదేశం.**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని ముత్తారం కస్తూర్బా గాంధీ పాం శాలలో ఆదివారం రాత్రి అస్వస్థతకు గురై పెద్ద పల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను సోమవారం రాష్ట్ర ఐటీ,పరి శమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు. బాలికల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆదివారం రాత్రి ముత్తారం కేజీబీవీ లోని బాలికలు 53 మంది ఒక్కసారిగా అస్వస్థతకు గురికావడంతో వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. బాలికలు అందరు క్షేమంగా ఉన్నారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని అన్నారు.బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని, బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో పాలకవర్గం ముద్రబోయిన శంకర్, గూడూరి ప్రభాకర్ రెడ్డి, బొడ్డు అనసూర్య, దండ భాస్కర్ రెడ్డి, యాళ్ళ సుజాత, గోస్కుల శ్రీనివాస్, ప్రతాప ఆంజనేయులు, నరెడ్ల మధుసూధన్ రెడ్డి, సంగాల రవీందర్, సిరికొండ లింగరావు, లోకిని సాయిలు, మూగల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్, మాజీ ఎంపిటిసి బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడ్ ఏ రకం 2320 రూపాయలు, సన్న రకాలకు తెలంగాణ ప్రభుత్వం అదనంగా 500 రూపాయలు బోనస్ చెల్లిస్తుందని తెలిపారు.

# విద్యార్థుల సమ్మేళనం అపూర్వం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యా ర్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహిం చారు. పాఠశాలలో 1985 నుండి 1986 వరకు 1 నుండి 10 వ తరగతి వరకు చదివిన విద్యార్థులందరూ కలుసుకున్నారు. ఆనాడు బోధించిన ఉపాధ్యాయు లకను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదివి వివిధ స్థాయిలలో స్థిరపడిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ బ్యాచ్ నుండి ఉన్నత స్థాయిలో ఆర్డిఓ గా డీఈ గా , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా, ఉద్యోగస్తులుగా, వకీలు గా, గృహిణీ లు గా, వ్యాపారవేత్త లు గా వివిధ హోదాలలో స్థిరపడిన వారందరూ తమ అనుభవాలను పంచారు. విదేశాలలో స్థిర పడిన విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా పాల్గొన్నారు. గ్రామ, పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు డొంకిన మొగిలి,కొల్లూరి రాయ మల్లు , ఇమ్మడి రాజన్న, ఉపాధ్యా యులు, దండ నరసింహారెడ్డి, వెంకటయ్య,, సత్యనారాయణ, ప్రకాశం, గోపాల్ రెడ్డి, లు పాల్గొన్నారు.

